www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ఆదిలాబాద్

20

ఆదివారం 27 ఆగస్టు 2017

జిల్లాలో కొలువుదీరిన గణనాథుడు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జోగు రామన్న
- జిల్లాకేంద్రంలో 42 ఫీట్ల భారీ ప్రతిమను ప్రతిష్ఠించిన నిర్వాహకులు
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల పటిష్ట బందోబస్తు



20

గణేష్ మండలి నిర్వాహకులకు లడ్డూను అందజేస్తున్న మంత్రి రామన్న





పండుటాకుల.. పరేషాన్!

ఆంధ్రజ్యోతి ఫోకస్

8





- 8నెలలుగా అందని అభయహస్తం పింఛన్
- ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు
- జిల్లాకు రావాల్సింది రూ.45 లక్షలకు పైగా బకాయిలు
- ఎత్తివేత దిశగా ప్రభుత్వ యోచన?
- లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు
- జిల్లావ్యాప్తంగా 1,100పైగా వృద్ధులు
- పింఛన్ డబ్బుల కోసం గంపెడాశతో ఎదురుచూపు

జనవరి 2017 నుంచి 8 నెలలుగా.. అభయహస్తం పింఛన్ డబ్బులు నిలిచి పోవడంతో పండు టాకులు పరేషాన్ అవుతున్నారు. ఆరు పదుల వయస్సు పైబడిన వృద్ధులకు అండగా నిలిచేందుకు గత ప్రభుత్వం ఇందిరా అభయహస్తం పథకానికి 2009లో శ్రీకారం చుట్టింది. జిల్లాలో 1100 మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారు. మహిళా సంఘాలలో సభ్యురాలై ఉండి, 60ఏళ్లు నిండిన వృద్ధులకు ఈ పథకాన్ని ప్రభుత్వం వర్తింప చేసింది. ప్రభుత్వ పింఛన్ డబ్బులతో కనీస అవసరాలను తీర్చుకుంటూ కాలం వెల్లదీస్తున్న వృద్ధులు అయోమయంలో పడ్డారు. కాగా, నెలకు రూ.500 చొప్పున ఎనిమిది నెలలకు ఒక్కొక్కరికి రూ.4వేలు అందాల్సి ఉంది. ప్రభుత్వం నిధులను విడుదల చేస్తే జిల్లాకు 45లక్షలకు పైగా బకాయిలు రావాల్సి ఉంది. కొద్దోగొప్పో అందే పింఛన్ కూడా అందక పోవడంతో కుటుంబ సభ్యుల నుంచి సైతం అవమానాలను ఎదుర్కోవాల్సి వస్తోందని వృద్ధులు వాపోతున్నారు.

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

వచ్చే నెలలో..

గిరి ఉత్సవ్

- అసిస్టెంట్ కలెక్టర్ గోపి వెల్లడి
- ఐటీడీఏ కార్యాలయంలో సమన్వయ సమావేశం
- మూడు రోజుల పాటు వేడుకలు



మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ గోపి

9



ఎడతెరిపి లేకుండా వానలు..

- అత్యధికంగా ఇచ్చోడలో 49మి.మీల వర్షపాతం నమోదు
- పొంగిపొర్లుతున్న కుంటాల, పోచ్చెర జలపాతాలు
- ప్రాజెక్టులోకి చేరుతున్న వరదనీరు



8

అధికారుల నిర్లక్ష్యం.. పర్యావరణానికి శాపం!!

- గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలకు సరఫరా కాని గ్యాస్ సిలిండర్లు.. వృథాగా గ్యాస్ పొయ్యిలు
- కట్టెల పొయ్యిపైనే కానిచ్చేస్తున్న నిర్వాహకులు



- ఐటీడీఏ ఆధ్వర్యంలోని గ్యాస్ గోదాం

వృథాగాగ్యాస్ సిలిండర్, పొయ్యి

9

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

రైతుల సంక్షేమానికి చర్యలు

- దాదారావు, మంచిర్యాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి



మందమర్రి : జిల్లాలో రైతు సంక్షేమమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి దాదారావు పేర్కొన్నారు. రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. సకాలంలో రైతులకు పంట రుణాలను అందజేస్తూ ప్రగతి పథంలో తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మంచిర్యాల జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి దాదారావు పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎంత సాగు భూమి ఉంది?

అధికారి : జిల్లాలో 2 లక్షల 26 ఎకరాల సాగు భూమి ఉంది. 1,43,000ల మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారు. వీరి సంక్షేమం, పంటల అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ప్రత్యేకంగా పంటల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో రైతులకు ఎన్ని రుణాలు ఇచ్చారు?

అధికారి : జిల్లాలో దాదాపు ఆరు వందల కోట్లపై పైగా పంట రుణాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని ఎస్‌బీఐ, ఆంధ్రబ్యాంక్, ఎస్‌బీహెచ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, విజయ బ్యాంకుల నుంచి రుణాలను అందజేశాం. ఈ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు సీజన్ వారీగా భూమి అనుకూలతను బట్టి పంటలు వేయాలని కూడా సలహాలు సూచనలు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎంత మంది ఉన్నారు?

అధికారి : జిల్లాలోని 15 మండలాలకు సంబంధించి 17 మంది వ్యవసాయ అధికారులు పని చేస్తున్నారు. సిబ్బంది 62 మంది పని చేస్తున్నారు. ప్రతీ రోజు వ్యవసాయ అధికారులు మండలాలకు వెళ్లి రైతులకు భూసార పరీక్షలు, పంటల అభివృద్ధికి సంబంధించి వివరాలను వెల్లడిస్తారు. ఏయే పంటలను వేయడం ద్వారా అధిక దిగుబడిని సాధిస్తారో తెలియజేస్తారు. తమ సిబ్బంది పని తీరు బాగుంది. రైతులు కూడా విషయాలను తెలుసుకొని పంటలను పండిస్తున్నారు. భూసార పరీక్షలు కూడా చేసుకోవడంలో రైతులందరికీ అవగాహన పెరిగింది.

ఆంధ్రజ్యోతి : రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నారా ?

అధికారి : జిల్లాలో రైతులకు 50 సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశాం. దీనిలో వరి, పెసర, మినుము, కందులు ఉన్నాయి. విత్తనాలు మొలకెత్తిన దగ్గర నుంచి ఎలాంటి మందులు వాడాలో పంటలకు సంబంధించి సస్య రక్షణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో కూడా వివరిస్తున్నారు. అధిక శాతం రైతులకు పంటలకు సంబంధించి అన్ని విషయాలను తెలియజేయడానికి కార్యాలయాల్లో సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారు. అంతే కాకుండా ప్రభుత్వం కూడా రైతులకు సంబంధించి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం.

సోషల్ మీడియాకు..

'ఫేక్' ఫీవర్

● అసత్య ప్రచారాలను షేర్ చేస్తున్న నెటిజన్లు
● చిక్కులు తప్పవంటున్న న్యాయ నిపుణులు

రామకృష్ణాపూర్ : ఆధునిక సాంకేతిక యుగంలో స్మార్ట్‌ఫోన్లతో ప్రపంచమంతా కుగ్రామంగా మారిపోయింది. ప్రపంచంలో ఎక్కడ, ఏ చిన్న విషయం జరిగినా క్షణాల్లో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరికీ తెలుస్తోంది. కానీ కొంత మంది నెటిజన్లు అసత్య ప్రచారాన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. దీంతో పలువురు నెటిజన్లు ఏది వాస్తవమో, ఏది అసత్యమో తెలియని పరిస్థితిలో అయోమయానికి గురవుతున్నారు. సోషల్ మీడియాలో కొంతమంది నిజాలు తెలుసుకోకుండా వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా వైరల్ అవుతున్న పోస్టులను ఇతరులకు పంపుతున్నారు. వ్యక్తిగత విషయాల నుంచి మొదలుకుని సామాజిక అంశాలను సైతం ఇతరులకు పంపుతూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉందని న్యాయపరమైన నిబంధనలు తెలుసుకోకుండా అబద్ధపు ప్రచాచాన్ని వైరల్ చేస్తున్నారు. ఎంతో కొంత పరిజ్ఞానాన్ని కలిగిన వారు సైతం ఈ పోస్టులతో ఆందోళనకు గురవుతున్నారు.

● డీజేలకు అనుమతి ఉందంటూ ప్రచారం...

ఉత్సవాలు, ఊరేగింపుల్లో శబ్దకాలుష్యం కలిగించే డీజేల వినియోగంపై శాంతిభద్రతలు పర్యవేక్షించే పోలీస్ శాఖ నిషేధం విధించింది. అయితే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతుండటంతో సోషల్ మీడియాలో డీజేలపై నిషేదాజ్ఞలను హైకోర్టు సడలించిందనే అసత్యపు పోస్టింగ్‌లు వాట్సప్, ఫేస్‌బుక్‌లలో వైరల్ అవుతున్నాయి. దీంతో పలువురు యువకులు గణపతి ఉత్సవాలకు డీజేలను వినియోగించుకోవచ్చా లేదా అనే విషయంలో తర్జన భర్జనకు గురవుతున్నారు.

● చైనా వస్తువుల నిషేధంపై....

చైనా వస్తువులు నిషేధించారని వాటిని కొనుగోళ్లు చేసిన వారికి జరిమానా అంటూ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు వైరల్ అయ్యాయి. ఇది నిజమేనని ఒకరికొకరు ఫార్వర్డు చేస్తుండటంతో దీనిపై చర్చ ఊపందుకుంది. అసలు చైనా వస్తువుల నిషేధం విషయంలో న్యాయస్థానాల్లో వ్యాజ్యాలే లేనపుడు తీర్పు ఎక్కడిదనే వివరణ బయటకు రావడంతో ఇదంత తప్పుడు ప్రచారం అని తేలింది. ఇవి కాకుండా రక్తం, కిడ్నీ దాతల పేరుతో, తప్పిపోయారనే తప్పుడు సమాచారాలతో పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల పోస్టింగులు అందరినీ అయోమయానికి గురిచేస్తున్నాయి. ఈ పోస్టింగ్‌లు నిజమో, కాదో తెలుసుకోకుండా చేసే పోస్టింగ్‌లతో గ్రూపు అడ్మిన్‌తో పాటు వినియోగదారులు న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవలసి వస్తుంది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది కదా అని ఏది పడితే అది ఫార్వర్డ్ చేస్తే చిక్కులు తప్పవని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



డీజే సౌండ్ సిస్టమ్

అసత్య ప్రచారాలపై కేసులు..

- రాంచందర్‌రావు, సీఐ, మందమర్రి



సోషల్ మీడియాలో డీజేలకు అనుమతి వచ్చిందని జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దు. వివాహ వేడుకలు, ఉత్సవాల్లో డీజేలు నిషేధం. ఇటువంటి తప్పుడు ప్రచారాలతో ఎవరైనా డీజేలను పెట్టినట్లయితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. అంతేకాకుండా వాటికోసం వినియోగించిన వాహనాలను సైతం జప్తు చేయడం జరుగుతుంది. సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రచారాల విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలి.

ఆధ్యాత్మికం

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..



కొలువు దీరిన శ్రీసత్యదేవుడు

● గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రబాతం, ఆరాధన, బాలబోగము.

● ఉదయం 7 గంటల నుంచి ధర్మదర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు

● మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.

● గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.

● ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.

● సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.

● రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

● శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహరతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉంటుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

కేజీబీవీ ఉపాధ్యాయులకు వేతనాలు పెంచాలి

- శాంతికుమారి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



శ్రీరాంపూర్ : కేజీబీవీ ఉపాధ్యాయులకు ప్రభుత్వ టీచర్లతో సమానంగా వేతనాలు పెంచాలి. సంవత్సర కాలంగా వేతనాలు పెంచాలని విన్నవించినా ఫలితం లేదు. వేతనాల పెంపు కోసం పలు ఆందోళనలు నిర్వహించాం. ముఖ్యమంత్రి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉండకూడదని ప్రకటించినప్పటికీ కేజీబీవీ ఉద్యోగులను కాంట్రాక్టు సిబ్బందిగా పరిగణిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు 10వ పీఆర్‌సీ సంవత్సరాలుగా అమలవుతున్నా కేజీబీవీ ఉద్యోగులకు వర్తించడం లేదు. ఇతర రాష్ట్రాల కంటే కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఉన్నాయి. 6-8తరగతులకు బోధించేందుకు రెసిడెన్షియల్ పద్ధతిలో కేజీబీవీ టీచర్లను నియమించి 10వ తరగతి వరకు బోధిస్తున్నప్పటికీ సరైన వేతనాలు అందడం లేదు. కేజీబీవీ పాఠశాలల్లో మహిళా టీచర్లకు మెటర్నిటీ సమయంలో వేతనాలు అమలు కావడం లేదు. సమాన పనికి సమాన వేతనం, అదనపు పనికి అదనపు వేతనం వర్తించడం లేదు.

వైద్యం అందక గిరిజన చిన్నారి మృతి

సిరికొండ: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని తుమ్మల్ పాడ్ గ్రామానికి చెందిన జాదవ్ శీతల్(3)అనే గిరిజన చిన్నారికి సకాలంలో వైద్యం అందక మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని మారుమూల గ్రామమైన తుమ్మల్ పాడ్ గ్రా మానికి చెందిన జాదవ్ ప్రకాశ్ తన కూతురు శీతల్‌కు జ్వరం వచ్చింది. ఆసుపత్రికి తీసుకపోవడాని కి గురు వారం రాత్రి 8 గంటల ప్రాంతంలో సిరికొ ండకు మోటర్ సైకిల్‌పై తీసుకవస్తుండగా ఆకస్మాత్తుగా వర్షం కురిసింది. భగీరథ పైప్‌లైన్ పనుల కోసం రోడ్డును తవ్వగా వర్షం వల్ల రోడ్డు పూర్తిగా బురద మయమైంది. కనీసం మోటారు సైకిల్ కూడా నడువక పోవడంతో కాలినడకన చిన్నారిని అదే రాత్రి ఎత్తుకొని సిరికొండకు తెల్లవారు జామున అనగా శుక్రవారం 4 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. సిరికొండకు చేరుకోగానే చిన్నారి మృతి చెందింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. రోడ్డు సౌకర్యం ఉంటే తమ చిన్నారి బ్రతికేదని, రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడం వల్లనే తన పాప ప్రాణం విడిచిందని తండ్రి ప్రకాశ్ రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఒక గిరిజన మహిళ సకాలంలో వైద్యం అందక మృతి చెందినట్లు గ్రామస్తులు చెప్పారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రతినిధులకు ఎన్ని సార్లు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు.


మృతి చెందిన చిన్నారి శీతల్


బురద మయంగా ఉన్న రోడ్డు

క్వారీ గుంతలో పడి బాలుడి దుర్మరణం

నేరడిగొండ: క్వారీ గుంతలోని నీటిలో ఈత కోసం దిగి ప్రమాద వశాత్తు సాబ్లె విజయ్‌కుమార్ (13)అనే బాలుడు మృతి చెందిన సంఘటన ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కోర్టికల్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపూర్ గ్రామానికి చెందిన చతర్‌సింగ్ కుమారుడు విజయ్‌కుమార్ బందం వద్ద గల తన మేనత్త ఇంట్లో ఉండే వాడు. శనివారం మేనత్త పశువులను మేపకరమ్మని విజయ్‌కుమార్‌ను పంపగా పశువులను మేపేందుకు కేఎన్ఆర్‌సీ క్వారీ సమీపంలోకి తీసుకవెళ్లాడు. అయితే క్వారీ గుంతలో ఉన్న నీటిలో ఈత కొట్టేందుకు విజయ్‌కుమార్ నీటిలోకి దిగాడు. అయితే గుంతలో లోతు ఎక్కువగా ఉండటంతో విజయ్‌కువర్ మునిగి పోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న గజ ఈతగాళ్లతో గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. కాగా కొడుకు మృతి చెందడంతో తల్లితండ్రి, కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.


మృతి చెందిన విజయ్ కుమార్

చెరువులో దూకి వృద్ధుడి ఆత్మహత్య

భైంసారూరల్: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెందిన మారుతి(70) అనే వృద్ధుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని దేగాం గ్రామ శివారులో చోటు చేసుకుంది. భైంసా రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ముథోల్ మండలంలో రాంటేక్ గ్రామానికి చెందిన తిమ్మలొల్ల మారుతి అనే వృద్ధుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆసుపత్రులకు వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన మారుతి భైంసా మండలం దేగాం శివారులోని కుంట చెరువులో దూకి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. శుక్రవారం నీటిలో శవం తెలుతుండటంతో స్థానికులు గమనించి భైంసా రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామ నిర్వహించి, పోస్ట్‌మార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి పంపించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పురుగులమందు తాగి వివాహిత ఆత్మహత్య

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని డోంగర్‌గావ్ గ్రామ పంచాయతీలో గల బోడ్డిగూడకు చెందిన రాథోడ్ అనిత (30) అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. భార్య భర్తల ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మనస్థాపం చెందిన అనిత పురుగులు మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. అనిత మృతి చెందడంతో ఆమె భర్త పోలీసుస్టేషన్‌కు వెళ్లి పోలీసులకు లొంగి పోయాడు. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కుభీర్: నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పల్సి గ్రామానికి చెందిన అల్లోట్ రాములు (54)అనే వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాములు ఈ నెల 24న తన పంట చేనులో పత్తి పంటకు పురుగు మందు పిచికారి చేస్తూ అస్వస్థతకు గురయ్యాడు. దీంతో గమనించిన కుటుంబీకులు రాములు ను చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రాములు శనివారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. రాములు మృతి చెందడంతో ఆయన కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు సౌకర్యం కల్పించాలని కాలనీ వాసుల ధర్నా

ఆదిలాబాద్‌టౌన్: వేల జనాభా నివసించే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మివాడ, తాటిగూడ, క్రాంతినగర్, తిలక్‌నగర్, భాగ్యనగర్ కాలనీ వాసులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాలనీ వాసులు స్థానిక తిర్పెల్లి రోడ్డు వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. సుమారు 300 మంది కాలనీ వాసులు రాస్తారోకో చేపట్టి తమకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు సౌకర్యం ఉండేదన్నారు. కానీ రైల్వే అధికారులు ఉన్న రోడ్డును తమ ఆధీనంలోకి తీసుకొని తిరిగి రోడ్డుకు అవకాశం ఇవ్వక పోవడంతో తాము మరో కిలో మీటర్ దూరం వెళ్లి జాతీయ రహదారికి రావాల్సి వస్తుందన్నారు. దీనిలో భాగంగానే సమీపంలో ఉన్న అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచి పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతో మంది గాయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రజాప్రతినిధులు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా మా కాలనీ వాసులకు పాత రోడ్డు గుండానే సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున మరో సారి ఆందోళన చేపడుతామన్నారు. ఈ ఆందోళన ఉధృతం కావడంతో సుమారు కిలో మీటర్ పొడవున వాహనాల రాక పోకలు నిలిచి పోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులకు, కాలనీ వాసులకు సర్ది చెప్పడంతో ఆందోళన సర్దుమనిగింది. ఈ కార్యక్రమంలో ఆశన్న, చంద్రశేఖర్, శ్రీనివాస్, స్వామి, శేఖర్, లక్ష్మి, ఊశమ్మ, గంగమ్మ, ఎల్లమ్మ, గోదావరి, వెంకటమ్మ, సంధ్యారాణి, లావణ్య, గంగాధర్, సూర్యకాంత్, ప్రకాష్, కాలనీ వాసులున్నారు.


ఆందోళన చేస్తున్న కాలనీ వాసులు


ఆందోళనతో భారీగా నిలిచి పోయిన వాహనాలు

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని బాలికకు గాయాలు

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ జిల్లా ఇంద్ర వెల్లి మండలంలోని గిన్నెర గ్రామ పంచాయతీ తుమ్మగూడకు చెందిన సిడాం అర్చన అనే బాలికకు శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్చన పక్కింట్లో ఉండే స్నేహితురాలు ఇంటికి వెళ్లి వంట చేసే సమయంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో అర్చనకు తీవ్ర గాయాలు కాగా వెంటనే తండ్రి హనుమంత్‌రావు పలువురితో కలిసి ఇంద్రవెల్లి పీహెచ్‌సీకి తీసుకచ్చారు. ప్రాథమిక చికిత్స చేసి వైద్యుల సూచనల మేరకు రిమ్స్‌కు తరలించారు.

ఆటో బోల్తా..నలుగురికి గాయాలు

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పోలీసు స్టేషన్ సమీపంలో శనివారం ఆటో బొల్తా పడ్డ దుర్ఘటనలో బుగ్గారాం గ్రామానికి చెందిన ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా వెంటనే ఎస్ఐ వెంకన్న సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఎన్‌హెచ్ఏఐ అంబులెన్సులో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వారు తుకారం, ప్రేమ, శీలాబాయి, లక్ష్మణ్, అంకుష్‌లున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. అతి వేగం అజాగ్రత్త వల్లె ఈ ప్రమాదం జరిగిందన్నారు.

కారు, బైక్ ఢీ: ఇద్దరికి తీవ్ర గాయాలు

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఆంజి కూడలి వద్ద శుక్రవారం మోటర్‌సైకిల్‌ను కారు ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్‌కు చెందిన జన్నవార్ ప్రదీప్‌కుమార్ కారుతో ఆదిలాబాద్ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఆంజి గ్రామానికి చెందిన గారుడి కిషన్, ధన్‌రాజ్‌లకు తీవ్ర గాయాలయ్యాయని స్థానిక పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్సకై రిమ్స్‌కు తరలించామన్నారు. కారు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వర్షం తాకిడికి కూలిన ఇల్లు

ఖానాపూర్‌రూరల్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్‌లో శుక్రవారం అర్ధరాత్రి వర్షం తాకిడికి గొల్ల చిన్నవ్వ రాములుకు చెందిన ఇల్లు కుప్పకూలింది. రాత్రి వినాయక ఉత్సవాల సందర్భంగా భజన కార్యక్రమంలో పాల్గొనేందుకు కుటుంబ సభ్యులు వెళ్లారు. ఆ సమయంలో వర్షానికి ప్రమాదవశాత్తు కూలి పోయింది. రాత్రి ఇంట్లో ఎవరు లేక పోవడంతో పెద్ద ప్రాణపాయం తప్పిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగిందని తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాని నష్ట పరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు.

శివాలయంలో రామ పురాణ పఠనం ముగింపు

సిరికొండ: స్థానిక శివాలయంలో గత నెల రోజులుగా సాగిన రామ పురాణ పఠనం శనివారం ముగిసింది. శ్రావణ మాసంలో ప్రారంభమైన ఈ పురాణం ముగింపు సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఆలయ కమిటీ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ పురాణ పఠనం కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

● ఎంపీ గొడం నగేష్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ గొడం నగేష్

నేరడిగొండ: రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, వచ్చే ఖరీఫ్ నాటికి రైతులకు ఎకరానికి ఎనిమిది వేల రూపాయలు పెట్టుబడుల కోసం అందజేస్తారని ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్ అన్నారు. మండలంలోని వడూర్, చించోలి గ్రామాలకు చెందిన రైతులు చాంద్‌పాషా, దేవుబాయిలు అనారోగ్యం బారినపడడంతో వారికి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చాంద్‌పాషాకు రూ.60 వేలు, దేవుబాయికి రూ.15.500 చెక్కులను ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులకు నిరంతర ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ ద్వారా శిథిలావస్థకు చేరిన చెరువుల పునరుద్ధరణ పనులు చేసి ఆదుకుంటున్నారన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అండగా నిలువనుందన్నారు. ఇటీవలే సీఎం కేసీఆర్‌కు భారత ఆహార వ్యవసాయ మండలి నుంచి ప్రతిష్ఠాత్మకమైన అగ్రికల్చరల్ లీడర్ షిప్ అవార్డు అందుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆయనవెంట టీఆర్ఎస్ జిల్లా నాయకులు జీవీ.రమణ, జాదవ్ రమేష్, గాదె శంకర్, స్థానిక నాయకులు రమేష్, కపిల్‌దేవ్, మహేందర్ రెడ్డి, సురేష్, ముక్త్యార్, అప్సర్, మోయినొద్దీన్ తదితరులున్నారు.

కనుగుట్ట పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామ ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈవో రావుల గణపతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. ప్రతి విద్యార్థికీ చదువడం, రాయడం తప్పనిసరి రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతేగాకుండా విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా ఉపాధ్యాయులు చూడాలన్నారు. పాఠశాల పరిసరాలు విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఉండాలని సూచించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పురాణ కార్యక్రమం ముగింపు

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామ సాయిబాబా ఆలయం వద్ద నెల రోజులుగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర పురాణ కార్యక్రమంలో ఆలయ పూజారి బ్రహ్మయ్య పలు ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధించారు. శనివారం ఈ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



సినిమా గైడ్
ఆదిలాబాద్

గణేష్: జంటిల్‌మెన్
మహేశ్వరీ : ఫిదా
నటరాజ్, 70ఎంఎం : అర్జున్‌రెడ్డి
నటరాజ్ డీలక్స్ ,35 ఎంఎం : జయ జానకీ నాయక

నీరుగారుతున్న ఉపాధి హామీ లక్ష్యం

● పక్కదారి పడుతున్న నిధులు
● సామాజిక తనిఖీలో వెల్లడి
● క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకనే..



ఇచ్చోడలో సామాజిక తనిఖీ చేస్తున్న అధికారులు



పాంపాండ్ చేయకుండానే ఉపాధి నిధులు డ్రా చేసిన ప్రదేశం

ఇచ్చోడ: నిరుపేద గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా భరోసా కల్పించి, వారు ఇతర దేశాలకు వలసలు వెళ్లకుండా నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్‌గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారిపోతుందని ఎనిమిదో విడత సామాజిక తనిఖీలో వెల్లడైంది. స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన ఉపాధి హామీ ఎనిమిదో విడత సామాజిక తనిఖీలో ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 2016-17 సంవత్సరానికిగానూ ఉపాధి హామీలో రూ.3కోట్ల 5లక్షలకు పైగా ఉపాధి పనులు సాగాయి. ఉపాధి హామీ మండల అధికారులు ఆయా పనులపై పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో జరుపకపోవడంతో అనేక అక్రమాలు జరిగినట్లు సామాజిక బృందం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలోని నర్సపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కుంటలు, పాంపాండ్స్ ఏర్పాటుచేయకుండానే చేసినట్లు సుమారు రూ.2 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగమయ్యాయని, అందులో రూ.12,000లు ఉపాధి హామీ లబ్దిదారులకు అందకుండానే రికార్డులు సృష్టించినట్లు ఈ తనిఖీలో వెల్లడైంది. కేశవపట్నంలో మండాడి శ్యామలబాయి అనే మహిళ రెండు సంవత్సరాల కిందట మృతిచెందినా, ఆమె పేరుపై ఉపాధి పనులు చేసినట్లు రికార్డులు సృష్టించి, డబ్బులు స్వాహా చేశారు. ముఖ్ర(కే) కూలీల సంతకాలు లేకుండానే ఉపాధి డబ్బులు చెల్లించారు. 65 ఏళ్ల వయస్సున్న వారు ఉపాధి పనులు నిర్వహించినట్లు రికార్డులు సృష్టించి, వారిపేర కూడా డబ్బులు తీసుకున్నట్లు వెల్లడైంది. నేరడిగొండ(జీ), (కే) గ్రామాల్లో ఉపాధి కూలీల వివరాలు నమోదు చేయలేదు. బోరిగామ, సిరికొండ గ్రామాల్లో వందల్లో రూపాయలు ఉపాధి కూలీలకు అందలేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో పనులు చేయకుండానే తప్పుడు రికార్డులు సృష్టించి ఇంకుడు గుంతల పనిచేసినట్లు డబ్బులు కూలీల పేరున పక్కదారి పట్టినట్టు తెలిసింది. సిరికొండతోపాటు మరో ఏడు గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ సాగుతుంది. సామాజిక తనిఖీలో ప్రతిసారి కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడినా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉపాధి నిధులు నిరుపేద ప్రజలకు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రజలు, వివిధ ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ ఏపీడీ శ్రీధర్‌స్వామి, ఏపీడీ కృష్ణరావ్, ఈజీఎస్ డ్వామా గుండయ్య, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లు, ప్రజా ప్రతినిధులు, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సునితచౌహాన్, టీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ రషీద్, కృష్ణకుమార్, గాడ్డె సుభాష్ తదితరులున్నారు.

పొన్నారిలో మట్టి గణపతుల పంపిణీ

తాంసి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పొన్నారిలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. సుమారు 52 విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వాతావరణ కాలుష్యాన్ని కాపాడడంలో మట్టి గణపతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. భక్తిభావంతో కూడిన కార్యక్రమాలు చేపట్టినట్లయితే సమాజానికి స్ఫూర్తిదాతలవుతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. ఇందులో ఎంపీటీసీ రమణ, సర్పంచ్ భోజన్న, ఉప సర్పంచ్ దేవేందర్,వీడీసీ అధ్యక్ష కార్యదర్శులు సంజీవ్‌రెడ్డి, గడుగు గంగన్న తదితరులున్నారు.

'శాంతిసామరస్యాలతో పండుగలను జరుపుకోవాలి'

తలమడుగు: శాంతిసామరస్యంతో పండుగలను జరుపుకోవాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ కోరారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని తన నివాసంలో ఆదిదేవుడైన వినాయకుడికి కుటుంబ సమేతంగా దీప, ధూప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ మాట్లాడుతూ, చెడు వ్యసనాలను వదిలేసి, ప్రతీఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు భక్తి మార్గంలో నడుచుకోవాలన్నారు. దైవమార్గంలో నడుచుకున్నవారికి అన్నివిధాలా మంచి జరుగుతుందన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అందుకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను భక్తి శ్రద్ధలతో రంగురంగుల విద్యుత్ కాంతులతో ప్రతిష్ఠించారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

నేరడిగొండ: గణేష్ నవరాత్రి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో విఘ్నేశ్వరుడు కొలువుదీరాడు. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మండపాల్లో వినాయకున్ని ప్రతిష్ఠించారు. భాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటూ గణపతిని తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ప్రతి మండపాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు, పువ్వులు ఇతర అకృతులతో ఆకట్టుకునే రీతిలో మండపాలను తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుద్దీపాలను కనువిందు కలిగేలా ఏర్పాటుచేశారు. తొమ్మిది రోజులు గణపతికి పూజలు నిర్వహించి, అనంతరం ఆయా గ్రామాల సమీపంలోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేయనున్నారు. శనివారం ఉదయం నుంచి భక్తులు గణనాథునికి పూజలు చేశారు. కొన్ని మండపాల వద్ద మహిళలు కుంకుమార్చన నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాల్లోని మండపాల వద్ద భక్తుల కోలాహలం కనిపించింది.



నేరడిగొండలో కొలువుదీరిన గణనాథుడు



బోథ్ మండలంలో వ్యాపారస్తుల గణనాథుడు

గుడిహత్నూర్‌లో...

గుడిహత్నూర్: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు జరుపుకున్నారు. గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు యువజన సంఘాలు రంగురంగులతో మండపాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించి, వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతీరోజు ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రులు అనంతరం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నామన్నారు.

బోథ్‌లో...

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని పలు వార్డుల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని అన్ని వార్డుల్లో వినాయక చవితి రోజు వివిధ మండపాల్లో యువజన సంఘాలవారు, వ్యాపారులు, పలు కాలనీల్లోని యువకులు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి, విగ్రహాలను ప్రతిష్ఠించారు. శుక్రవారం నుంచి గణనాథుడు పూజలను అందుకుంటున్నారు. అయితే గణేష్ మండపాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తలపడవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

బేలలో...

బేల: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో యువకులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీలతో గణనాథుడిని శుక్రవారం ప్రతిష్ఠించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని పదకొండు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

నేడు రాయిసెంటర్ కార్యకర్తల సమావేశం

బేల: రాజ్‌గోండ్ సేవా సమితి, రాయిసెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం మండలంలోని పోనల గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే.దౌలత్‌రావు, కార్యదర్శి ఎం.వాసుదేవ్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ, మండలంలోని ఆదివాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కోశాధికారి భగవన్‌కాత్లె, కార్యదర్శి కే.భగవాన్, కోరంగె లక్ష్మణ్, కోవ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించాలి

● కలెక్టర్ బుద్ధప్రకాశ్

ఆదిలాబాద్ టౌన్: ప్రతి సంవత్సరం నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు నిర్వహించాలని కలెక్టర్ బుద్ధప్రకాశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పక్షోత్సవాల ద్వారా నేత్రదానాన్ని ప్రోత్సహించి, కార్నియా వలన సంభవించే అంధత్వాన్ని నివారించవచ్చున్నారు. ప్రస్తుతం మన దేశంలో దాదాపు 1.5 మిలియన్ ప్రజలు అంధత్వానికి గురై చికిత్స కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కంటి గుడ్డులోని కార్నియా (నల్లని పొర)మాత్రమే మార్పిడి చేసి వేరొకరి కంటికి అమర్చడం జరుగుతుందన్నారు పై విషయాలను దృష్టిలో ఉంచుకుని అనేకమంది తమ మరణాంతరం నేత్రదానానికి సంసిద్ధతను వ్యక్తపరుస్తూ, మరణాంతరం జీవిస్తున్నారన్నారు. దెబ్బ తగలడం, అంటురోగాలు సోకడం, పోషకాల లోపం, విటమిన్-ఏ, ఇతర పోషకాహార లోపం తదితరాలు కార్నియా అంధత్వానికి కారణలుగా పేర్కొన్నారు. వీటిని నివారించేందుకు డీఎంహెచ్‌వో, డీఐవోలు ఐదేళ్లలోపు పిల్లలకు విటమిన్-ఏ ద్రావణాన్ని అందించడం, వ్యాధినిరోధక ప్రణాళికను పొందుపర్చడం చేయాలన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత పరిశుభ్రత, ప్రమాదాలు, కంటికి దెబ్బ తగిలిన వెంటనే సంబందిత వైద్యున్ని సంప్రదించడం ద్వారా ఇటువంటి అంధత్వాన్ని చాలావరకు నివారించవచ్చన్నారు. ప్రజలు నాటు వైద్య పద్ధతులకు దూరంగా ఉండడం శ్రేయస్కరమని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

నేత్రదానం చేసేవారు పాటించాల్సిన నియమాలు

దాత మరణానంతరం ఆరు గంటలలోపు కంటి గుడ్డును సేకరిస్తారు. అదేవిధంగా సంబంధిత వ్యక్తి చనిపోయిన తరువాత కళ్లు మూసి ఉండేలా కనురెప్పలపై తడిగుడ్డగానీ, మంచుముక్కలను గానీ ఉంచాలి. నేరుగా కంటికి గాలి తగలకుండా ఫ్యాన్లు ఆపేయాలి. తలను కొద్దిగా ఎత్తులో ఉంచాలి. వయసుతో నిమిత్తం లేకుండా అందరూ నేత్రదానం చేయవచ్చు. మరణానంతరం నేత్రదానం చేయదలచినవారు తమ పేర్లను పూర్తి వివరాలను తమకు దగ్గరలోనున్న నేత్రదాన కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలి.

రేపు అవగాహనా సదస్సు

ఆదిలాబాద్ టౌన్: అటవీ శాఖ ఉద్యోగాల కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 28న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు ఆదిలాబాద్ వారికి, మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి ఐదు గంటల వరకు నిర్మల్ అభ్యర్థులకు నలంద డిగ్రీ కళాశాలలో అవగాహనా సదస్సు ఏర్పాటుచేశామన్నారు. అదేవిధంగా కొమురం భీం, మంచిర్యాల జిల్లాల వారికి ఈ నెల 30న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల్‌లో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు కొనసాగుతుందన్నారు. అటవీ శాఖలో బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, రేంజ్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షల కోసం ఉచిత శిక్షణకు అభ్యర్థులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగానే సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణ కోసం ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 08732-221208, 9949684959 కు సంప్రదించాలని సూచించారు.

పప్పుదినుసు ధాన్యాల విస్తీర్ణాన్ని పెంచాలి

● సహాయ వ్యవసాయ సంచాలకుడు డీ.పుల్లయ్య



మందులను అందజేస్తున్న వ్యవసాయాధికారులు

బేల: రైతులు పప్పుదినుసుల ధాన్యాల విస్తీర్ణాన్ని పెంచాలని సహాయ వ్యవసాయ సంచాలకుడు డీ.పుల్లయ్య అన్నారు. మండలంలోని కాప్సి గ్రామంలో 35 మంది రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా రాయితీపై కంది, మినుములు, సస్యరక్షణ కోసం సిమ్ ఆయిల్, క్లోరోఫైరిపాస్, క్లోరాంత్రెనిప్రోల్, ఇమాజతఫైర్ మందులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పప్పుధాన్యాల పంటలు సాగు చేయడంతో నేల సారవంతం పెరుగుతుందన్నారు. అలాగు రైతులు మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి భగత్ రమేష్, ఎన్ఎఫ్ఎస్ఎఫ్ కన్సల్టెంట్ సీ.నర్సింగు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

● పార్కుల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మనిషా



కార్గిల్ పార్కు అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



వర్క్‌షాప్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

ఆదిలాబాద్ టౌన్: గత పాలకులు పట్టణ అభివృద్ధిని విస్మరించారని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనిషా పవన్‌రావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్గిల్ పార్కుతోపాటు ఇతర నాలుగు పార్కుల అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులతో కలిసి శనివారం ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పట్టణం అభివృద్ధికి నోచుకోలేకపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో జిల్లాలో మంత్రి జోగురామన్న ప్రోత్సాహంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే నాలుగు పార్కులను కోటి పది లక్షలు, కార్గిల్ పార్కును మూడు లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రజలు సేద తీరేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అంతేకాకుండా ఈ పార్కులతో పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ఉన్న ఏకైక గాంధీ పార్కులో ప్రజలు కొంతవరకు కాలక్షేపం చేస్తున్నా, మరికొన్ని పార్కులు ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలో వీటి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బండారు సతీష్, కౌన్సిలర్లు మేస్రం కృష్ణ, అందె శ్రీదేవి, గణేష్, వాఘ్మారే శైలేందర్, విజయ్, అశోక్, మున్సిపల్ అధికారులు అయాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక విద్యతోనే శాస్త్రీయ విజ్ఞానం

● ఎఫ్‌పీఎస్‌టీ కార్యశాల వర్క్‌షాప్ ప్రారంభం

ప్రయోగాత్మక విద్య ద్వారానే విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనిషా అన్నారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో ఎఫ్‌పీఎస్‌టీ కార్యశాల వర్క్‌షాప్‌ను ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రయోగాల కార్యశాల ద్వారా ఉపాధ్యాయులు భౌతికశాస్త్రంలోని కీలకాంశాలపై పరిపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. దీంతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించే అవకాశముంటుందన్నారు. ముఖ్యంగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు విద్యుత్, విద్యుదయస్కాంతత్వం, కాంతి తదితర అంశాలను ప్రయోగపద్ధతిలో ఎలా బోధించాలో తెలుస్తుందన్నారు. అంతేకాకుండా ఇటువంటి కార్యశాల ద్వారా మరిన్ని మెళకువలు తెలిసి ఉపాధ్యాయుల్లో మరింత మేధాశక్తి వృద్ధిచెందుతుందన్నారు. భౌతికశాస్త్రం అనేది విద్యార్థులకు కొరకరాని కొయ్యగా ఉంటుందని, దీంట్లో అవగాహన పెంచుకుంటే వారి ఉన్నత విద్యకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులకు ఈ భౌతికశాస్త్రం అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రయోగశాలకు సంబంధించి పరికరాల తయారీ, వాటిని ఉపయోగిస్తూ విద్యార్థులకు బోధించే పద్ధతిపై వర్క్‌షాపు కొనసాగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు దారుట్ల జీవన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకట్‌కుమార్, పీఆర్టీయూ నాయకులు కృష్ణకుమార్, కార్యశాల నిర్వాహకులు చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్, భౌతికశాస్త్ర 18 మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'క్రీడల్లో పాల్గొనేందుకు యువత ముందుకు రావాలి'



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

ఆదిలాబాద్ టౌన్: యువతీ యువకులు క్రీడల్లో పాల్గొనేందుకు ముందుకురావాలని మున్సిపల్ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్ అన్నారు. స్థానిక గజిటెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం.1లో జిల్లా జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 రోప్ స్కిప్పింగ్, కబడ్డీ బాల, బాలికల ఎంపిక పోటీల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉన్నప్పుడు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్న క్రీడాకారులు కళాశాల స్థాయికి వచ్చే సరికి ఆటలకు దూరమవుతున్నారన్నారు. ముఖ్యంగా బాలికలు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొంటే శారీరకంగా ధృడంగా తయారవుతారన్నారు. డిప్యూటీ ఈవో శ్యాంరావ్‌రాథోడ్ మాట్లాడుతూ, యువదా యువకులు క్రీడల్లో పాల్గొంటే వారిలో ఉత్సాహం పెరిగి, చెడు మార్గాల వైపు దృష్టి మరలకుండా ఉంటుందని పేర్కొన్నారు. కళాశాలల్లో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా వ్యాయామోపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎస్జీఎఫ్ కార్యదర్శి బాబూరావ్ మాట్లాడుతూ, నాలుగు జిల్లాల్లోనూ క్రీడలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ ఎంపికైన రోప్ స్కిప్పింగ్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కబడ్డీ క్రీడాకారులు వచ్చే నెలలో నల్గొండలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, కబడ్డీ ఆడి, క్రీడలను ప్రారంభించారు. హెచ్ఎం సలీమొద్దీన్, పెటా సంఘం అధ్యక్షుడు పార్థసారథి, ఎస్జీఎఫ్ సెక్రటరీ జక్కుల శ్రీనివాస్, పోటీల కన్వీనర్ హరిచరణ్, వ్యాయామోపాధ్యాయులు రాష్ట్రపాల్, సాయికుమార్, అమర్, ప్రతాప్, సాయి, అఖిల్, శ్రీనిత్య పాల్గొన్నారు.

నేడు అన్నబాహు సాఠే జయంతి

ఆదిలాబాద్ టౌన్: దళిత బాంధవుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నబాహు సాఠే 97వ జయంతిని ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మంద కృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అన్నాబాహు సాఠే గ్రామ కమిటీ ఎన్నిక

సిరికొండ: మండలంలోని సోన్‌పెల్లి గ్రామంలో సాహితీ సామ్రాట్ అన్నాబాహు సాఠే గ్రామకమిటీని ఎన్నుకున్నారు. శనివారం ఇంద్రవెల్లి మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అన్నాబాహు సాఠే అసోసియేషన్ సోన్‌పెల్లి గ్రామకమిటీ అధ్యక్షుడిగా జాదవ్ మారుతి, ఉపాధ్యక్షుడిగా పడిగెల విజయ్, ప్రధాన కార్యదర్శులుగా వాగ్మారే సూర్యకాంత్, జాదవ్ సదానంద్, ప్రచార కార్యదర్శులుగా వాగ్మారే బాబు, గేరే జ్ఞానేశ్వర్, కోశాధికారిగా పడిగెల స్వామి, సంయుక్త కార్యదర్శిగా జాదవ్ రాందాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు మారుతి తెలిపారు. ఇంద్రవెల్లి మండల శాఖ అధ్యక్షుడు కాంబ్లె రాందాస్, నాయకులు సంబాజీ, ధన్‌పురి విఠల్, శంకర్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారన్నారు.

నార్నూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	94923 52102
ఎంపీడీవో	94408 65894
ఎస్సై	94409 00661
ఎంఈవో	94411 25098
కరెంట్ ఎఈ	83339 23870
పీఆర్ ఏఈ	94908 77719
ఎవో వ్యవసాయ శాఖ	72888 94052
వెటర్నరి డాక్టర్	85009 15156
ఆర్‌డబ్లుఎస్ ఎఈ	94917 70672
ఎపీవో, ఈజీఎస్	80966 04191
డాక్టర్ శ్రీనివాస్, నార్నూర్ పిహెచ్‌సీ	98497 32157

కొలువుదీరిన గణనాథులు



ఉట్నూర్‌లో గణేష్ విగ్రహాలను మండపాలకు తరలిస్తున్న దృశ్యం

ఉట్నూర్ : ఉట్నూర్ ఏజెన్సీలో శుక్రవారం గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం గణేష్ చవితి పురస్కరించుకుని భక్తులు గణేష్ విగ్రహాలను తమ తమ మండపాలకు భజనలు చేస్తు తరలించారు. స్థానిక సేవాలాల్ ఆస్పత్రిలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ తనయుడు రితేష్‌రాథోడ్ దంపతులు మట్టి విగ్రహానికి పూజలు నిర్వహించారు. స్థానిక వినాయక్ చౌక్‌లో సర్పంచ్ బొంత ఆశారెడ్డి, పూజారి బాలాజీ దూబే ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల కోసం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు కోండేరి రమేష్ ధ్వజారోహణ నిర్వహించి గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ప్రారంభించారు. స్థానిక సుభాష్ నగర్‌లోని గణేష్ మండపంలో పూజారి బాలాజీ దూబే ఆధ్వర్యంలో మహిళలు వినాయకుడికి పూజలు నిర్వహించారు. శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని శ్యాంపూర్, ఎందా, నర్సాపూర్, పులిమడుగు, సాలేవాడ, తాండ్రా, కుమ్మరితాండ, రాజన్నగూడెం, నాగాపూర్, చాందూరి, ఎంకా, ఉమ్రి, హస్నాపూర్, లక్కారం, పాత ఉట్నూర్, గంగన్నపేట, దంతన్‌పల్లి, కొత్తగూడెం, ఘన్‌పూర్, బీర్సాయిపేటలలో భక్తులు గణేష్ విగ్రహాలను నవరాత్రుల పూజల కోసం ప్రతిష్ఠించారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా భారీ పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో విద్యాసాగర్, డీఎస్పీ వేముల చంద్రప్రభులు శాంతి యుతంగా గణేష్ నవరాత్రులను నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. స్థానిక ఫొటో, విడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో అంగడి బజార్‌లో మట్టి వినాయకుల విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందించి పర్యావరణ రక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆశారెడ్డి, కోండేరి రమేష్, సర్దార్‌సింగ్, చందనగిరి విజయ్, విజయ్‌సింగ్, కిషోర్‌సింగ్, సంజయ్‌సింగ్, భరత్‌సింగ్, రమేష్, సత్యం, శంకర్, రూబిన్, సాయి, ఉదయ్‌సింగ్‌లు పాల్గొన్నారు.



తాడిహత్నూర్‌లో కొలువుదీరిన గణనాథులు



నార్నూర్‌లో..

నార్నూర్: నార్నూర్, గాదిగూడ మండలాల్లోని గ్రామాలలో గణనాథులు కొలువుదీరారు. ప్రత్యేక అలంకరణతో, గణనాథులను మండపాల నిర్వాహకులు అలంకరించారు. పలు మండపాలలో ప్రత్యేక దీపాలంకరణలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.

హలో.. హలో..

ఇంద్రవెల్లి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	..	94910 53528
ఆర్ఐ	..	96766 04915
ఏంపీడీవో	..	97044 11940
ఏపీవో,ఈజీఎస్	..	80966 04177
ఏఈ, పీఆర్	..	98662 03058
ఏఈ, ఆర్‌డబ్లుఎస్	..	99483 60734
ఏఫ్ఆర్వో	..	7382600324
ఎపీఎం ఐకేపీ	..	9491043528
మెడికల్ ఆఫీసర్ (పిట్టబొంగరం)	..	97051 24381
ఏఈ, ట్రాన్స్‌కో	..	94408 11702
ఏఈ ఎంఐ	..	83330 84230
ఎస్ఐ	..	94409 00660
అగ్రికల్చర్‌ఆఫీసర్	..	72888 94053
ఎంఈవో	..	94934 33739
ఏఈఐటీడీఏ	..	73826 27394
ఈవో ఆర్డీ	..	96769 54985
ఈవో గ్రామపంచాయతీ	..	94402 62687

ఉట్నూర్ అధికారుల ఫోన్ నెంబర్లు

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్	..	94910 53633
సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్	..	94407 95073
తహసీల్దార్	..	94910 53534
ఎంపీడీవో	..	94407 93648
సీఐ పోలీస్	..	94407 95074
ఎస్ఐ పోలీస్	..	94407 95064
ఈవో, గ్రామ పంచాయతీ	..	99129 76639
వ్యవసాయ అధికారి	..	88866 12858
ఏపీవో, ఈజీఎస్	..	80966 16577
సబ్‌స్టేషన్ ఉట్నూర్	..	94910 75563
ఏఈ ట్రాన్స్‌కో	..	94408 11686

ఘనంగా దేవులపల్లి రామానుజరావు జయంతి

ఉట్నూర్ రూరల్ : దేవులపల్లి రామానుజరావు జయంతి ఉత్సవాలను శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా బొల్లికుంటలో జన్మించిన దేవులపల్లి రామానుజరావు నిజాం కళాశాలలో బిఏ పూర్తి చేశారని ఉట్నూర్ ఆర్డీవో విద్యాసాగర్, ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కెరావులు అన్నారు. అంతకు ముందు రామానుజరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1946లో రామానుజరావు శోభా పత్రిక ప్రారంభించి సంపాదకులుగా, హైదరాబాద్ కో-ఆపరేటీవ్ ట్రేడింగ్ సొసైటీ డైరెక్టర్‌గా సేవలు అందించారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెస్రం మనోహర్, ఏపీవో కుంర నాగోరావు, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సెడ్మాకి సీతారాం, పంద్ర జైవంత్‌రావు, ఆటా అధ్యక్షుడు మెస్రం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

‘మరుగుదొడ్ల నిర్మాణాలకు సహకరించాలి’



మాట్లాడుతున్న సర్పంచ్ తిరుపతి

ఉట్నూర్ రూరల్ : మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి కావడానికి వార్డు సభ్యులందరూ సహకరించాలని సర్పంచ్ మర్సుకోల తిరుపతి కోరారు. శుక్రవారం లక్కారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. పంచాయతీ పరిధిలో ఉన్న చిన్నసుద్దగూడెం, దుర్గాపూర్‌లలో 98 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, లక్కారం, మత్తడిగూడ, గంగన్నపేటలలో 90 శాతం పనులు పూర్తి అయినందున వందశాతం పూర్తి కావడానికి వార్డు సభ్యులు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యేలా అందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సాదని నర్సయ్య, వార్డు సభ్యులు సత్యం, పోశక్క, భూమన్న, అన్నపూర్ణ, కౌసల్య, గుగ్గిల శంకర్, భక్తు రాజన్న, గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఆధ్వర్యంలో 29న జాబ్‌మేళా

ఉట్నూర్ : ఐటీడీఏ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం వైటీసీలో 29న జాబ్‌మేళా నిర్వహించనున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆర్వీ కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జీ-4, అపోలో, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు, ఫ్లిప్‌కార్టు మరియు బిగ్‌సీ కంపెనీలలో టెలికాం, గోదాం సూపర్‌వైజర్, సెల్స్, సెక్యూరిటీగార్డ్స్, రిటైల్, హస్పిటాల్టీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, 18 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు కలిగిన పదో తరగతి, ఆ పై చదవులు ఉన్న వారు అర్హులు అన్నారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడెటాతోపాటు సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు రెండు ఫొటోలతో యూత్ ట్రెనింగ్ సెంటర్‌లో హాజరు కావాలన్నారు.

ఉట్నూర్ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరు బస్సు సర్వీసుల వేళలు

ఆదిలాబాద్ వైపు

ఉదయం5-30	6-00	6-30	6-45	7-10	7-15	7-20	
7-30	7-45	8-00	8-20	8-25	8-30	8-40	9-00
9-05	9-10	9-20	9-25	9-30	9-35	9-40	9-45
9-50	10-00	10-05	10-15	10-20	10-35	10-40	10-45
10-50	11-00	11-15	11-20	11-30	11-40	11-45	12-00
12-15	12-20	12-30	12-35	12-40	12-50	మధ్యాహ్నం	
1-00	1-15	1-20	1-30	1-35	1-40	2.00	2-15
2-20	2-30	2-45	2-50	3-10	3-15	3-25	3-40
3-45	3-50	4-00	4-15	4-30	4-45	5-00	5-20
5-30	5-40	5-45	6.00	6-05	6-20	6-30	6-45
7-00	7-10	7-15	7-25	8-00	8-25	8-55	9-00

మహోర్ వయా ఆదిలాబాద్

ఉదయం 6-30కిన్వట్ 7-00 ఉమర్‌కేడ్ 7-30
మహోర్ 9-45

హైదరాబాద్

జేబీఎస్ ఉదయం 5-00
ఎంజీబీఎస్ ఉదయం 8-30 రాత్రి7-30 8-30 9-00 9-45

హన్మకొండ(వరంగల్)

ఉదయం5-15 6-45 7-20 మధ్యాహ్నం 1-45

కరీంనగర్

ఉదయం 8-45 10-10 మధ్యాహ్నం 1-00 3-15

గుంటూర్

మధ్యాహ్నం 3-05 సాయంత్రం 6-15 7-15 8-18

మంచిర్యాల

ఉదయం6-20 6-30 7-15 7-45 8-20 8-50 9-15
9-45 9-50 10-15 10-40 10-50 11-35 12-00 12-15
12-45 మధ్యాహ్నం 1-00 1-15 1-30 2-00 2-05
2-40 2-50 3-20 3-50 4-10 4-20 సాయంత్రం
5-10 5-45 6-15

బెల్లంపల్లి ఉదయం 7-15

ఆసిఫాబాద్, కాగజ్‌నగర్

ఉదయం 6-30 6-55 7-45 8-00 8-40 9-25
10-30 10-40 11-55 12-30 మధ్యాహ్నం 1-05
1-502-15 2-30 3-00 3-05 3-20 3-25
4-304-35 రాత్రి 7-20 8-00

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ విజయవంతం

● కేయూకు అనుబంధంగా కళాశాలలను కొనసాగించాలని విద్యార్థుల డిమాండ్ ● నస్పూర్‌లో రౌండ్ టేబుల్ సమావేశం



తరగతులు బహిష్కరించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

మంచిర్యాల రూరల్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో డిగ్రీ, పీజీ కళాశాలలను కేయూలోనే కొనసాగించాలని, శాతవాహన యూనివర్సిటీలో కలపవద్దని చేపట్టిన కళాశాలల బంద్ శనివారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు చెందిన విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. మంచిర్యాల, కుమరం భీం జిల్లాల పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలను కేయూకు అనుబంధంగానే కొనసాగించాలని పేర్కొన్నారు. శాతవాహన యూనివర్సిటీలోకి మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలోని ప్రొఫెసర్లను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలంటే నిధులను, గ్రాంట్స్‌ను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రైవేటు కాలేజీల నుంచి వచ్చే ఆదాయంతో యూనివర్సిటీలను నడుపాలనుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు తోట రాజేష్, అరిగెల తిరుమల్‌రావు, చిప్పకుర్తి శ్రీనివాస్, అనపర్తి యువరాజ్, వేముల కిరణ్, చంద్రగిరి నరేష్, జుమ్మిడి గోపాల్, ఎస్‌కే సల్మాన్, నల్ల నాగేంద్రప్రసాద్, మిట్టపల్లి రంజిత్‌రావు, రామటెంకి సుధాకర్, గరిగెల రాజేష్, పాల్గొన్నారు.

నస్పూర్: మంచిర్యాల, కుమరం భీం జిల్లాల కాలేజీలను కాకతీయ యూనివర్సిటీ పరిధిలోనే కొనసాగించాలని నేతలు డిమాండ్ చేశారు. నస్పూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో జిల్లా ప్రముఖ్ డేగ రవీందర్, జిల్లా కన్వీనర్ అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీ సుకున్న నిర్ణయం వలన మంచిర్యాల, కుమరం భీం జిల్లాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కాకతీయకు రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద యూనివర్సిటీగా పేరుందని, నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన యూనివర్సిటీని కాదని శాతవాహనకు మార్చడం సరైందికాదన్నారు. రెండు జిల్లా విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోగె ప్రశాంత్, జిల్లా నాయకులు సాయికృష్ణ, వంశీ, విలాస్, యాదగిరి, నరేష్, వినయ్, సతీష్ పాల్గొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం

● ఇన్‌ఫ్లో 25,465 క్యూసెక్‌లు ● ప్రస్తుత నీటి మట్టం 12.86 టీఎంసీలు

మంచిర్యాల రూరల్: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 25,465 నమోదైంది. ప్రాజెక్టు యొక్క పూర్తి స్థాయి నీటిమట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 145. 10 మీటర్లు నీటి మట్టం ఉంది. ఎగువన మరిన్ని వర్షాలు కురిస్తే ప్రాజెక్టు నీటి మట్టం పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా ప్రాజెక్టులో 12.8641 టీఎంసీల నీరు ఉంది.



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కాసిపేట: మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు డీటీడీఓ మడావి గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకం కోసం చేపడుతున్న ఉద్యోగాల గురించి ఉచిత శిక్షణ తరగతులను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటర్మీడియట్ పాస్ అయిన యువతీ యువకులకు అక్టోబర్ 6లోపు మంచిర్యాల జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఎస్టీలకు 75 సీట్లు, ఎస్సీలకు 15, బీసీలకు 10 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత పరీక్షల్లో ఎంపికైన వారికి నెల రోజుల పాటు ఉట్నూరులో ఉచిత శిక్షణ తరగతులు ఉంటాయన్నారు.

'ప్రతి చిన్నారికీ ఎంఆర్ టీకా వేయించాలి'

● రాష్ట్ర పరిశీలకుడు వివేక్ పరదేశి

కోటపల్లి : 15 సంవత్సరాలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయాలని డబ్ల్యూహెచ్ఓ రాష్ట్ర పరిశీలకుడు వివేక్ పరదేశి అన్నారు. శనివారం కోటపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాలు ఎలా వేస్తున్నారు.? సిబ్బంది ఎంత మంది విధుల్లో ఉన్నారు, ఎంత మేరకు లక్ష్యం నెరవేరింది, వైద్య సిబ్బంది చేపడుతున్న ప్రోత్సాహం ఎలా ఉంది.? అనే దానిపై ఆయన ప్రశ్నించారు.

చిన్నారులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చూసి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. టీకాలపై ఎలాంటి అపోహలు వద్దని 9 నెలల వయస్సు ఉన్న చిన్నారి దగ్గర నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు టీకా వేయించాలని ఇందు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో సెప్టెంబర్ 23 వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుం దన్నారు. ఒక్క చిన్నారి కూడా తప్పిపోకుండా లక్ష్యం నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సత్తయ్య, సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సులోచన, రాజమణి, పాల్గొన్నారు.

అలరించిన జానపద జాతర

● జిల్లా నలుమూలల నుంచి హాజరైన కళాకారులు ● నృత్యాలతో భారీ ఊరేగింపు





డోలు వాయిస్తూ ర్యాలీ తీస్తున్న కళాకారులు, భజన చేస్తున్న కళాకారులు

మంచిర్యాల టౌన్: శనివారం రాత్రి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జానపద జాతర ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. జిల్లా నలుమూలల నుంచి హాజరైన కళాకారులు తమ కళలతో శ్రోతలను అలరింపజేశారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, భాషా, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జానపద జాతర ఏర్పాటు చేశారు. ముందుగా స్థానిక బెల్లంపల్లి చౌరస్తా నుంచి వేదిక వద్దకు కళాకారులు ఆటపాటలతో వివిధ రకాల వాయిద్యాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జానపద నృత్యనాటికలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. భాగవతం, రామాయణం నుంచి ప్రదర్శించిన పలు నృత్యరూపాలు ప్రేక్షకుల మనసును రంజింపజేశాయి. చిరుతల రామాయణం, ఒగ్గు కథలు, యక్షగానం ఆకట్టుకున్నాయి.

● కళలను కాపాడుకోవాలి..

జాతర ప్రారంభోత్సవానికి మంచిర్యాల ఆర్డీఓ శ్యామలాదేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కళాకారుల పాత్ర అమోఘమన్నారు. వారి కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు నెలసరి పారితోషకం అందజేయడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా కళాకారులకు పెన్షన్ మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. కళలు రూపుమాపిపోకుండా ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పండుటాకుల పరేషాన్!

◆ 8 నెలలుగా అందని అభయహస్తం పింఛన్ ◆ ఆదిలాబాద్ జిల్లాకు రావాల్సింది రూ.45లక్షలకు పైగా బకాయిలు ◆ ఎత్తివేత దిశగా ప్రభుత్వ యోచన?

ఆరు పదుల వయస్సు పైబడిన వృద్ధులకు అండగా నిలిచేందుకు గత ప్రభుత్వం ఇందిరా అభయహస్తం పథకానికి 2009 సంవత్సరంలో శ్రీకారం చుట్టింది. మహిళ సంఘాలలో సభ్యురాలై ఉండి, 60ఏళ్ల నిండిన వృద్ధులకు ఈ పథకాన్ని వర్తింప చేశారు. అప్పటి నుంచి అడప దడప అందుతున్న అభయహస్తం డబ్బులతో కనీస అవసరాలను తీర్చుకుంటూ వృద్ధులు కాలం వెల్లదీస్తున్నారు. అయితే గత జనవరి 2017 నుంచి 8 నెలలుగా పింఛన్ డబ్బులు పూర్తిగా నిలిచి పోవడంతో పండు టాకుల్లో పరేషాన్ మొద లైంది. నెలకు రూ.500 చొప్పున ఎనిమిది నెలలకు ఒక్కొక్క రికి రూ.4వేల చొప్పున ప్రభుత్వం అందించాల్సి ఉంది. ప్రభుత్వం నిధులను విడుదల చేస్తే జిల్లాకు 45లక్షలకు పైగా బకాయిలు రావాల్సి ఉంది. అసలే కొద్దో గొప్పో అందే పింఛన్ కూడా అందక పోవడంతో వృద్ధులు అవస్థల పాలవుతున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యుల నుంచి అవమానాలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు.



● అత్యవసరాలకు నోచుకోని వైనం

సాధారణంగా వృద్ధాప్యంలో దీర్ఘకాలిక వ్యాధులు తరుచుగా వెంబడిస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో నెలవారిగా అత్యవసర మందులు తీసుకోవడం తప్పని సరిగా ఉంటుంది. అసలే చేతకాని వయస్సులో ఆరోగ్య సమస్యలు వేధించడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం నిలిచి పోయిన అభయహస్తంతో మందులు కొనుగోలు చేసే పరిస్థితులు లేవని, కన్న వారికి కూడా పట్టింపు కరువవుతుందని లబ్దిదారులు తమ గోడును వెల్లవెసుకుంటున్నారు. సకాలంలో అత్యవసర మందులు అందక పోవడంతో ప్రాణాంతకంగా మారుతుందంటున్నారు.అసలే చేతకాని ప్రాణానికి దిక్కులేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు.

● జిల్లాలో 1100పైగా లబ్ధిదారులు

ఆదిలాబాద్ జిల్లాలో గత 8 నెలలుగా నిలిచి పోయిన అభయహస్తం పింఛన్ల బకాయిలు రూ.45 లక్షల వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా 1100కు పైగానే మంది లబ్దిదారులు ఉన్నారు. ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున ప్రభుత్వం పింఛన్ డబ్బులను చెల్లించాల్సి ఉంది. బకాయిలు పెరిగి పోయిన నేపథ్యంలో పూర్తి స్థాయిలో చెల్లిస్తారా లేదా దశల వారిగా విడుదల చేస్తారోనని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఎలాగైనా అభయహస్తానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పండుటాకులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

● పథకం ఎత్తివేతకు ప్రభుత్వ యోచన?

ఇప్పటికే మోయలేని భారంగా మారిన అభయహస్తం బకాయిలతో ప్రభుత్వం తర్జనభర్జన పడుతుంది. అభయహస్తం పథకాన్ని ఆసరా పెన్షన్ పథకంలో విలీనం చేస్తామని చెప్పిన ప్రభుత్వం స్పష్టతను ఇవ్వక పోవడంతో అయోమయ పరిస్థితులకు దారి తీస్తుంది.దీంతో ఈ పథకాన్ని నిలిపి వేసే అవకాశాలు కూడా ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. దీనికి తోడు ప్రత్యామ్నయంగా మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టే యోచనలో ప్రభుత్వం ఉందంటున్నారు. ఈ దసరా పండుగ వరకు నిధులు విడుదల కాక పోతే పథక కొనసాగింపు ప్రశ్నార్థకంగా మారనుందంటున్నారు. ఒకవేళ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తి వేయాలన్న నిర్ణయం తీసుకుంటే జిల్లాలోని 1100 మందికి పైగా వృద్ధులు తీవ్ర నిరాశకు గురి కావాల్సి వస్తుంది.

(- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)



● అభయహస్తం అందక అవస్థలు పడుతున్నాం

- కాటిపెల్లి చంద్రభాగ, తలమడుగు మండలం



గత ప్రభుత్వం ప్రారంభించిన అభయహస్తం పథకం అందక పోవడంతో ఎన్నో అవస్థలు పడుతున్నాం. అసలే చేతకాని సమయంలో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాం. ప్రతీ నెల వారిగా పెన్షన్ అందజేస్తే అత్యవసర ఖర్చులకు అవసరానికి వచ్చేవి. ఈ ప్రభుత్వం వృద్ధుల సంక్షేమంపై నిర్లక్ష్యం చేస్తోంది. ఇకనైనా అభయహస్తం పింఛన్లను వెంటనే అందించి ఆదుకోవాలి.

● చేతిలో చిల్లి గవ్వ కూడా లేదు

- పిడుగు నర్సమ్మ, తలమడుగు మండలం



గత ఎనిమిది నెలలుగా పెన్షన్ డబ్బులు నిలిచిపోవడంతో చేతిలో చిల్లిగవ్వ కూడా ఉండడం లేదు. చిన్నచిన్న ఖర్చులకు కూడా కొడుకులు, బిడ్డల దగ్గర ఆశా పడాల్సి వస్తోంది. గతంలో పెన్షన్‌గా వచ్చే రూ.500తో మందులు, ఇతర ఖర్చులు తీర్చుకునే వాళ్లం. చేతకాని ముసలి ప్రాణాలపై ప్రభుత్వం ఎందుకు కోపంగా ఉందో తెలియడం లేదు. ఇచ్చే పింఛన్ డబ్బులైనా సకాలంలో ఇస్తే అవసరానికి ఉపయోగ పడుతాయి.

హరితహారం మొక్కలను నిర్లక్ష్యం చేయొద్దు

● రిమ్స్‌లో హరితహారం మొక్కలు నాటిన మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను నిర్లక్ష్యం చేయవద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో అధికారులు, సిబ్బంది, మెడికోలతో కలిసి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు అంతరించిపోయిన పచ్చదనాన్ని తిరిగి రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరు భాగస్వాములై విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 24 శాతానికి పడిపోయిన గ్రీనరీని 33 శాతానికి తీసుకురావాలన్నారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం లక్ష్యం నెరవేరడమే కాకుండా రాష్ట్రం 33 శాతం గ్రీనరీగా మారుతుందన్నారు. ఈ విధంగా ప్రతీఒక్కరు నాటిన మొక్కలను సంరక్షించాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. అప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. ఇందులో ఏఎంసీ చైర్మన్ ఆరె రాజన్న, జడ్పీటీసీ ఇజ్జగిరి అశోక్, మావల సర్పంచ్ రఘుపతి, ఇతర టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కడెం ప్రాజెక్ట్ వరద గేట్ ఎత్తివేత

● 5,200 క్యూసెక్కుల నీరు గోదావరి వరిలోకి విడుదల

కడెం: నిర్మల్ జిల్లాలో అతిపెద్దదైన కడెం ప్రాజెక్ట్‌లోకి వరద నీరు రాకడ కొనసాగుతుంది. గత రెండు, మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్ట్‌లోకి 6375 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నీరు వచ్చి చేరడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు ఒక వరద గేటు ఎత్తి 5200 క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 700 అడుగులు కాగా, ప్రస్తుతం 698.450 అడుగుట నీటిమట్టం ఉంది. ఆయకట్టు పంటలకు గానూ ఎడమ కాలువ ద్వారా 903 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. అధికారులు ప్రాజెక్టు వద్దనే ఉంటూ వరద నీరు రాకను పర్యవేక్షిస్తున్నారు.

జలపాతాన్ని సందర్శించిన జేసీ కుటుంబ సభ్యులు



కుంటాల జలపాతం వద్ద కుటుంబ సభ్యులతో జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి

నేరడిగొండ: మండలంలో గల కుంటాల జలపాతాన్ని శుక్రవారం జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులతో సందర్శించారు. జలపాతం అందాలను కుటుంబ సభ్యులతో తిలకించారు. కొద్దిసేపు జాలర్లు ఏర్పాటు చేసిన తెప్పపై విహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలపాతాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జలపాతం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు

❖ అత్యధికంగా ఇచ్చోడలో 49మి.మీల వర్షపాతం నమోదు ❖ పొంగిపొర్లుతున్న కుంటాల, పొచ్చెర జలపాతాలు

ఆదిలాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి అతిభారీ వర్షం కురిసింది. దీంతో వరద నీరు పంట పొలాలను ముంచెతింది. అదేవిధంగా, పలు మండలాల్లో పత్తి, సోయాబీన్ పంటలు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. అలాగే చేతికి వచ్చిన పెసర, మినుము పంటలు నేల రాలి పోతున్నాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్నపాటి వర్షం కురుస్తునే ఉంది. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లోకి వరదనీరు వచ్చి చేరుతోంది. అత్యధికంగా ఇచ్చోడ మండలంలో 49మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా బోథ్ మండలంలో అత్యల్పంగా 7.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులుగా చెప్పుకునే మత్తడి వాగు నీటి మట్టం 276.3 మీటర్లకు చేరుకుంది. కాగా, ఎగువ ప్రాంతం నుంచి 100 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది.

అదేవిధంగా, సాత్నాల ప్రాజెక్టు నీటిమట్టం 283.25 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 810.55 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. అలాగే జిల్లాలో ప్రధానమైన కుంటాల, పొచ్చెర జలపాతాలు వరద నీటితో పరవళ్లు తొక్కుతున్నాయి. అంతేకాకుండా చెరువులు, కుంటల్లోకి వరద నీరు చేరుతుండడంతో జలకళను సంతరించుకుంటున్నాయి. మొత్తానికి గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

(- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)



ఆదిలాబాద్ జిల్లాలో నిండుగా ప్రవహిస్తున్న చాందా వాగు



జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

ముమ్మరంగా వరి నాట్లు

భైంసా: గత వారం రోజులుగా నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ పరిధిలోని అనుకూలమైన వర్షాలు కురుస్తుండటంతో ఇక్కడి ప్రాంతంలో వరి నాట్లు ఊపందుకుంటున్నాయి. ప్రస్తుతం వర్షాలు ఆశాజనకంగా కురుస్తుండటంతో చెరువులు, కుంటలు నిండుకుండుటంతో వరి సాగు చర్యలను వేగిరవంతం చేశారు. మూడు, నాలుగు రోజులుగా ఇక్కడి ప్రాతంలో వరి నాట్లు ముమ్మరమయ్యాయి. డివిజన్ పరిధిలో 3700 హెక్టార్లలో వరి సాగు చేస్తారు. 3034 హెక్టార్లలో సాగునీటి పథకాల ద్వారా, 666 హెక్టార్లు వర్షాధారితం ద్వారా వరిని సాగు చేయనున్నట్లుగా అధికారులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం సమృద్ధిగా వర్షాలు కురుస్తుండటంగాతో పాటు చెరువులు నీటితో నిండుకుంటుండటం మూలంగా వరి సాగు విస్తీర్ణం ఆశాజనకంగా ఉండే స్థితులు నెలకొంటున్నాయని వ్యవసాయాధికారులు పెర్కొంటున్నారు.

● బోరుబావుల ద్వారా సాగు..

బోరుబావుల ద్వారా సాగునీటి వ్యవస్థ గల రైతులు ఇప్పటికే వరి నాట్లు పూర్తి చేసుకోగా వర్షాధారంపై సాగు చేసే రైతులు అనుకూలంగా వర్షాలు కురియడంతో ఇప్పుడిప్పుడు వరి నాట్లు వేసే పనులను ముమ్మరం చేశారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆశాజనకంగా వర్షాలు కురిసాయి. దీంతో నాట్లు వేసేందుకు గాను పొలాలను సిద్ధం చేసుకున్న రైతులు తమ పనులను ముమ్మరం చేశారు. అంతేకాకుండా పలు ప్రాంతాల్లోని రైతులు వరి నాట్లు వేయించే చర్యలను చేపట్టగా.. మరి కొన్ని ప్రాంతాల్లోని రైతులు నాట్లు వేసేందుకు గానూ తమ తమ పొలాలను సిద్ధం చేయించారు.

'అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి'


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

బోథ్: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందని, అందులో భాగంగానే వెనుకబడిన విద్యార్థులకు విద్యనందించాలన్న దృక్పథంతో రెసిడెన్షియల్ కళాశాలల ద్వారా విద్యనందిస్తుందని ఎంపీ నగేష్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పేర్కొన్నారు. మండలంలోని కుచులాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో రూ.4 కోట్లతో మంజూరైన భవన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. అందులో భాగంగానే పేద విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాలలను ఏర్పాటుచేస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాలను ఏర్పాటుచేయడంతోపాటు కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యనందించాలనే దృక్పథంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఏఎంసీ చైర్మన్ నల్ల శారద, ఎంపీపీ గంగుల లక్ష్మి, జడ్పీటీసీ బండారు సాయమ్మ, సహకార సంఘ చైర్మన్ ఎన్.బాపురెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, సురేందర్‌యాదవ్, జగన్మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ రుక్మన్‌సింగ్, సొనాలకు చెందిన ఎల్.పోశెట్టి, నాయకుడు గంగుల మల్లేష్‌తోపాటు స్థానిక ఎస్ఐ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

29న అండర్ - 14, 17 క్రీడా జట్ల ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ టౌన్: జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అండర్ - 14, 17 ఎస్‌జీఎఫ్ స్విమ్మింగ్, కరాటే, జిమ్నాస్టిక్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ - 14, 17 స్విమ్మింగ్, కరాటే, జిమ్నాస్టిక్ పోటీల్లో పాల్గొనదలచినవారు తమ వెంట బోనఫైడ్, ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు పోటీల కన్వీనర్ 9440765483కు సంప్రదించాలని తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం.. పర్యావరణానికి శాపం

● గ్యాస్ సిలిండర్లు, పొయ్యిలు ఫుల్, సరఫరా నిల్


అలంకారప్రాయంగా ఉన్న గ్యాస్ సిలిండర్, పొయ్యిలు


కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న దృశ్యం

ఉట్నూర్: అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల పరిస్థితి. ఆశ్రమ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్లు, పొయ్యిలున్నా గ్యాస్ సరఫరా లేక పర్యావరణానికి ముప్పువాటిల్లుతోంది. అధికారుల నిర్లక్ష్యమే పర్యావరణానికి శాపంగా మారుతోంది. ఉట్నూర్ ఐటీడీఏ పరిధి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న వేలాదిమంది విద్యార్థుల కోసం ప్రతినిత్యం వంటలు తయారుచేసేందుకు కావాల్సినన్ని గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లను సరఫరా చేసినప్పటికీ గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో ఆయా పాఠశాలల వార్డెన్లు వంటచెరుకునే వినియోగిస్తున్నారు. ఉట్నూర్ ఏజెన్సీలోని గాదిగూడ, నార్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల్లో ఉన్న 34 ఆశ్రమ పాఠశాలలు, ఐదు గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు వంటల తయారీకి కావాల్సిన గ్యాస్‌ను సరఫరా చేసేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇండేన్ గ్యాస్ నిర్వహణ ఐటీడీఏ అధికారులతో కాకపోవడంతో గత కొన్ని నెలలుగా గిరిజన సహకార సంస్థకు అప్పగించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆర్వీ కర్ణన్ ఐటీడీఏ ఆధ్వర్యంలోని ఇండేన్ గ్యాస్ నిర్వహణను జీసీసీకి పూర్తిస్థాయిలో అప్పగించాలని ఆదేశాలు జారీచేసినా, కింది స్థాయి సిబ్బంది సక్రమంగా స్పందించకపోతుండడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలింది. ఫలితంగా జీసీసీ ఆధ్వర్యంలో నామమాత్రంగా కొనసాగుతుండడంతో ఇండేన్ గ్యాస్ కంపెనీ అధికారులు జీసీసీ పూర్తిగా నిర్వహణ బాధ్యతలను చేపడితేనే గ్యాస్ సరఫరా చేస్తామంటూ మొండికేయడంతో గత మూడు నెలలుగా గ్యాస్ సరఫరా నిలిచిపోయింది. ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలతోపాటు వినియోగదారులు ఐదు వేల మందికి గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు సైతం ఆందోళన చెందుతున్నారు. వినియోగదారులు ఏదోలా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు వంట కోసం వంటచెరుకును విరివిగా ఉపయోగిస్తుండడంతో పర్యావరణం దెబ్బతింటుంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం హరితహారంతోపాటు అడవుల పెంపకం కోసం సామాజిక వనాల అభివృద్ధి కార్యక్రమాలు ఒకవైపు చేపడుతుండగా, మరోవైపు వంట చెరుకు వాడుతుండడంతో అడవులు అంతరించిపోతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యావరణ పరిరక్షించేలా జీసీసీకి గ్యాస్ సరఫరా వెంటనే జరిగేలా కృషిచేయాల్సిన అవసరముందని పరిశీలకులంటున్నారు.

ఐవోసీ నిబంధనలతో జాప్యం




ఇండియన్ ఆయిల్ కంపెనీ (ఐవోసీ) నిబంధనలతో గ్యాస్ సరఫరాలో ఆటంకం ఏర్పడింది. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఇండేన్ గ్యాస్ గోదాంను యేడాది కాలంగా తామే నిర్వహిస్తున్నాం. ఇటీవల ఐవోసీ అధికారులు కొత్త నిబందన తీసుకురావడంతో గ్యాస్ సరఫరా నిలిచిపోయి ఆశ్రమ పాఠశాలలు, దీపం పథకం లబ్దిదారులు, వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయలేకపోతున్నాం.

- రాథోడ్ తారాచంద్, జీసీసీ మేనేజర్

పత్తికి రోగం.. ఆందోళనలో రైతాంగం..

● ఏ మందు వాడినా ఫలితం లేదంటున్న రైతులు


తెగుళ్ల కారణంగా రంగుమారిన పత్తి పంట

తాంసి: మొన్నటివరకు గులాబి రంగు పురుగు ఉధృతితో కకావికలమైన రైతులకు నిన్న పారావిల్ట్ తెగులు కోలుకోలేని స్థితికి చేర్చింది. ఇది మరువక ముందే ప్రస్తుతం ముడత తెగులు రైతుల నడ్డి విరుస్తుంది. పచ్చగా కనిపించిన పంట పొలం ముడతతో కనిపిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసి నలుగురికి అన్నం పెట్టే అన్నదాతకు అప్పుడే నష్టాలు మొదలయ్యాయి. ప్రస్తుతం ఏ పంట పొలాన్ని చూసినా ముడత రోగం, ఇటుక తెగులుతో ఎరుపుగా కనిపిస్తుంది. జిల్లావ్యాప్తంగా ఈ పరిస్థితి కనిపించడంతో రైతులు ఏం చేయాలో తెలియక తలమునకలవుతున్నారు. ప్రస్తుతం ఎన్ని మందులు వాడినా తెగుళ్ల తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. వాస్తవానికి బీటీ పత్తికి అంతగా తెగుళ్ల వ్యాపించకూడదు. విత్తనాలు నాటక ముందు నుంచే సంబంధిత కంపెనీలవారు బీటీ విత్తనాలకు ఎలాంటి తెగుళ్ల వ్యాపించవని ఏదో చిన్న చిన్న మందులు స్ప్రే చేస్తే తెగుళ్ల భారీ నుంచి గట్టెక్కవచ్చని ప్రకటనలు చేశారు. కానీ ప్రతి రైతు వేలా రూపాయల మందులు వాడినా ఫలితం కనిపించడం లేదంటున్నారు. రోజుకో రకం తెగుళ్ల వ్యాపిస్తున్నాయని వారు వాపోతున్నారు. తెగులు సోకిన వెంటనే స్పందించాల్సిన వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తలు అంతగా చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. తాంసి, భీంపూర్ మండలాల్లో ఈయేడాది సుమారు 48వేల ఎకరాల పైచిలుకు పత్తి పంట సాగుచేస్తున్నారు. ప్రస్తుతం నూరు శాతం పంటకు తెగుళ్ల వ్యాపించాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ తెగుళ్ల వాతావరణ ప్రభావం కారణంగా వ్యాపిస్తున్నాయా? విత్తనాల తయారీ లోపమా? తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటివరకు పురుగు మందులకే ఎకరాకు సుమారు తొమ్మిది వేల నుంచి పన్నెండు వేల రూపాయల వరకు ఖర్చుచేశారంటే, ఈ యేడు తెగుళ్ల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ప్రస్తుతం తెగుళ్ల సోకిన పత్తి పెరుగుదల ఆగిపోవడమే కాకుండా ఆకులన్నీ మోదుబారి కనిపిస్తున్నాయి. ఇదిలావుండగా పూత, కాసిన పిందెలన్నీ రాలిపోతున్నాయి. కళ్లముందే పంటకు ఇలా జరుగుతుంటే రైతులు తట్టుకోలేకపోతున్నారు. వ్యవసాయ శాఖాధికారులు నిర్ధారించిన మందులను స్ప్రే చేసినా ఫలితం లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుగు మందుల కోసం తెల్లారింది మొదలు చీకటి పడేవరకు పడిగాపులు కాస్తున్నారు. అయినా వారు కోరిన మందులు దొరకడం లేదు. వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు నివారణా చర్యలు తెలపాల్సిన అవసరమెంతైనా వుంది.

ఇలాంటి ఖర్చు ఎన్నడూ చేయలేదు



ఈ సంవత్సరం పంటలకు కావాల్సిన రీతిలో వర్షాలు కురుస్తున్నాయి. కానీ పంటలకు మాత్రం రోజు రోజుకూ కొత్త తెగుళ్ల వ్యాపించడంతో త మ కు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పత్తి పంటకు ఇంత ఖర్చు ఎన్నడూ చేయలేదు. ఇప్పటివరకు ఆరుసార్లు మందులు స్ప్రే చేశాను. మరో నాలుగైదుసార్లు చేయాల్సిన అవసరముంది. చివరి వరకు కూడా పంట చేతికి వస్తుందో.. లేదో.. తెలియని పరిస్థితి నెలకొంది.

- స్వామిరెడ్డి, రైతు, నిపాని, భీంపూర్ మండలం

ఇంకెన్ని తెగుళ్లు వ్యాపిస్తాయో?



ఇప్పటివరకు పత్తిపంటకు ఐదారు రకాల తెగుళ్లు సోకాయి. ఇంకెన్ని తెగుళ్లు సోకుతాయోనని భయంగా ఉంది. గత సంవత్సరం నాలుగు సార్లు పలు రకాల మందులు స్ప్రే చేయగా, ఈ యేడాది ఇప్పటి వరకు పన్నెండు దఫాలు మందు స్ప్రే చేయాల్సి వస్తుంది. చేతికి పంట వచ్చేంత వరకు నమ్మకం లేదు. దీనికి కారణం మందుల లో పమా? విత్తనాల లోపమా? శాస్త్రవేత్తలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి.

- సురేందర్, రైతు, లక్ష్మీపూర్

'గిరి ఉత్సవ్‌ను విజయవంతం చేయాలి'

ఉట్నూర్: గిరి ఉత్సవ్ కార్యక్రమాన్ని సెప్టెంబరులో తలపెట్టిన దృష్ట్యా విజయవంతం చేసేందుకు జిల్లాలోని గిరిజనులంతా సహకరించాలని అసిస్టెంట్ కలెక్టర్ గోపి అన్నారు. గిరి ఉత్సవ్ 2017పై గిరిజన సంఘాల నాయకులతో స్థానిక ఐటీడీఏలో శనివారం ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ, 2016లో నిర్వహించిన గిరి ఉత్సవ్ తరహాలోనే మూడురోజులపాటు స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలో ఉభయ జిల్లాల గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా పది తెగలు, నాలుగు జిల్లాల గిరిజనులతో కలిసి ఒక్కో ట్రూపుగా ఏర్పడాలన్నారు. నాలుగు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో గిరి ఉత్సవ్ - 2017 జరుగుతుందని పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి భావితరాలకు తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలుండాలన్నారు. ప్రభుత్వం గిరిజనుల కోసం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే విధంగా స్టాల్స్ ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ప్రతి తెగకు వందమంది ఉండాలన్నారు. ఎటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కెరావు మాట్లాడుతూ, గిరి ఉత్సవ్‌ను లంబాడా గిరిజనులు బహిష్కరిస్తున్నట్లు తెలిపినప్పటికి తాను వారితో మాట్లాడానని, వారు కూడా గిరిఉత్సవ్‌లో పాల్గొనేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలపై కళాజాతాలతో చైతన్యం చేస్తున్నామన్నారు. కుమ్రం భీం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఉట్నూర్ ఆర్డీవో విద్యాసాగర్, డీడీ పోశం, ఎటీడబ్ల్యూ ఏసీ డైరెక్టర్ కుమ్ర ఈశ్వరీబాయి, ఈఈ రమే ష్, ఏపీవో (జనరల్) నాగోరావు, ఏవో పెం దూర్ భీం, సర్పంచ్‌లు బొంత ఆశారెడ్డి, మ ర్సుకోల తిరుపతి, గ్రామీణ పేదల సంఘం రా ష్ట్ర నాయకుడు నేతావత్‌రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

'గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి'

ఆదిలాబాద్ టౌన్: గణేష్ ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లాలో శాంతియుతంగా నిర్వహించాలని డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో శనివారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో చర్చించి పోలీసులకు అన్ని విధాలా సహకరించాలని కోరారు. ఎక్కడా కూడా నిబంధనలు అతిక్రమించవద్దని, ప్రతీ విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యుత్ అనుమతి కోసం ఆ శాఖ అధికారులను సంప్రదించి 1400 రూపాయల చలానా ద్వారా చెల్లించాలన్నారు. అదేవిధంగా మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతో గణేష్ ఉత్సవాలను ఎలాంటి సంఘటనలు, ప్రమాదాలు లేకుండా నిర్వహించాలన్నారు. డీజే విషయంలో నిబంధనలు అతిక్రమించరాదని, నిబంధనల ప్రకారం రెండు బాక్స్‌లను మాత్రమే ఏర్పాటుచేసుకోవాలని, ఇది సుప్రీం కోర్టు ఆదేశమని, దీనిని అతిక్రమించినవారిపై చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద ఆయా సభ్యులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సమావేశంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు జంగిలి ఆశన్న, సభ్యులు ప్రఫుల్ వజే, నాయకులు రాళ్లబండి మహేందర్, బీ.కృష్ణ, బొల్లారం సుధీర్, దత్తాత్రేయ, మావల సర్పంచ్ ఉష్కం రఘుపతి, రూరల్ సీఐ పురుషోత్తం, వన్‌టౌన్ సీఐ సురేష్, టూటౌన్ సీఐ స్వామి, ఎస్ఐలు శ్రీనివాస్, రమణరావు, రాజు, తిరుపతి, వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు ఉన్నారు.

వెండితెరపై 'శరణ్య' వెలుగులు



» ఫిదా సినిమాలో నిర్మల్ జిల్లా ఓలా అమ్మాయి



సినిమా సభ్యులతో శరణ్య

కుంటాల: నిర్మల్ జిల్లా కుంటాల మండలం ఓలా గ్రామానికి చెందిన శరణ్య వెండితెరపై నటించి అభిమానులను ఫిదా చేస్తోంది. వెండితెరపై తొలి ప్రయత్నంలోనే అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలందుకుంటోంది. దిల్ రాజు నిర్మాతగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఇటీవల విడుదలైన 'ఫిదా' సినిమాలో హీరోయిన్ సాయి పల్లవికి అక్కగా, హీరో వరుణ్‌తేజ్‌కు వదినగా నటించింది. బిల్లోల నవీన్‌గౌడ్-శైలజ దంపతుల పెద్ద కుమార్తె శరణ్య. వీరు పిల్లల చదువుకోసం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో స్థిరపడి అక్కడే ఉంటున్నారు. శరణ్య నిజామాబాద్‌లో చదువుతుండగా స్థానిక ఛానల్‌లో న్యూస్ రీడర్‌గా అవకాశం దొరికింది. అదే ఆమె జీవితాన్ని మలుపుతిప్పింది. అందం, దానికి తోడు తెలంగాణ యాసలో చక్కగా మాట్లాడే నేర్పరితనం ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఛానల్‌లో న్యూస్ రీడర్‌గా పనిచేసే అవకాశం లభించింది. అక్కడ తనదైన శైలిలో వార్తలు చదువుతూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ తరుణంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తెలిసి ఉండి యాస, భాషలో ఆకట్టుకునే అమ్మాయి కోసం ఎదురుచూస్తున్న ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ములకు శరణ్య గురించి తెలిసింది. ఫిదా సినిమాలో నటించే అవకాశం ఇస్తామని చెప్పడంతో శరణ్య కుటుంబీకులు ఓకే అన్నారు. దీంతో ఆమెకు వెండితెరపై నటించే అవకాశం లభించింది. అందివచ్చిన అవకాశాన్ని శరణ్య చక్కగా ఉపయోగించుకున్నారు.



ఫిదా సినిమాలో ఓ సన్నివేశంలో శరణ్య



దండేపల్లిలోని అద్దె భవనంలో తపాలాశాఖ కార్యాలయం



అద్దె భవనంలో కొనసాగుతున్న బీసీ బాలుర వసతి గృహం

పక్కా భవనాలకు మోక్షమెప్పుడో..?

» ప్రభుత్వ కార్యాలయాలకు సొంత గూడు కరువు

» దండేపల్లిలో అద్దె భవనాల్లో అరకొర వసతులతో తిప్పలు

దండేపల్లి: ఏళ్ల గడుస్తున్నా దండేపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు కరువవుతున్నాయి. దశాబ్దాల నుంచి వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో అరకొర వసతుల మధ్య సిబ్బంది, కార్యాలయాలకు వచ్చే లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పథకాలపై సర్కారు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం స్వంత భవనాలు నిర్మించడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. అద్దె భవనంలో ఇరుకు గదులతో సిబ్బంది కాలం వెల్లదీస్తున్నారు. దండేపల్లిలో తపాలాశాఖ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్, టెలిఫోన్ ఎక్చేంజీ కార్యాలయం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, బీసీ బాలుర వసతి గృహం, సహకార సంఘం కార్యాలయాలకు స్వంత భవనాలులేక అద్దె గృహాల్లోనే కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు నిర్మించి సిబ్బంది, ప్రజల ఇబ్బందిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.



అద్దె భవనంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం



ఇంటిలో కుండీలతో ఏర్పాటు చేసిన పూల మొక్కలు

ఈ దంపతులు.. పర్యావరణ ప్రేమికులు..

» ఆ ఇల్లే ఓ బృందావనం

» ఇంటి చుట్టూ పూల మొక్కలు

» కూరగాయల సాగు, పండ్ల తోటల పెంపకం



తులసి వనం వద్ద రమేష్ దంపతులు

మందమర్రి: ఇంటి ఆవరణలోని ఎకరంనర స్థలంలో వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు మందమర్రి పట్టణానికి చెందిన తొటం రమేష్-శాంత దంపతులు. తమ ఇంటి చుట్టూ ఉన్న స్థలంలో మల్లె, కనకంబరం పూల తోటలను, దానిమ్మ తోట, తులసి వనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం లేచిన వెంటనే మొక్కల పెంపకానికి సంబంధించి రక్షణ చర్యలను చేపడుతుంటారు. వీరిద్దరు ఎల్ఐజీ ఏజెంట్‌గా, ఆర్ఎంపీ వైద్యులుగా పని చేస్తూనే దొరికిన కొద్ది సమయంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. పని నిమిత్తం ఎవరైనా ఈ దంపతుల ఇంటికి వెళితే తప్పకుండా వారు పెంపకం చేపడుతున్న పూల మొక్కలు, పండ్ల తోటలు, కూరగాయల సాగును చూస్తూ ఉండిపోవాల్సిందే. కూరగాయల చెట్లకు, పండ్ల తోటలకు వివిధ పోషక ఎరువులు వేయడం కోసం ప్రత్యేకంగా ఓ వాకింగ్ ట్రాక్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నారు. పండించిన కూరగాయలను వారు వినియోగించుకోవడంతో పాటు చుట్టుపక్కల వారికి కూడా ఉచితంగా అందజేస్తుంటారు. ఈ పూల మొక్కలకు, తులసి మొక్కలకు ఆవు పేడ, మూత్రాన్ని ఎరువుగా వినియోగిస్తున్నారు. పూల మొక్కల మధ్యలో ఏర్పాటు చేసిన దేవుళ్ల విగ్రహాలు కూడా చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వీరితో పాటు వీరి పిల్లలు కూడా తల్లిదండ్రుల బాటలోనే నడుస్తున్నారు. అంతేకాకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి పచ్చదనం ముఖ్యమనే నినాదాన్ని కూడా ఈ దంపతులు చుట్టుపక్కల వారికి వివరిస్తుంటారు.



ఇంటి ముందు ఏర్పాటు చేసిన అందమైన పూల మొక్కలు



ఇంటి ఆవరణలో మల్లె తోటలు

సాగు చేసిన కూరగాయల తోటలు





అట్టముక్కలతో తయారు చేసిన డిజైన్



పడేసే జీన్‌తో తయారు చేసిన బ్యాగు



పేపర్ ముక్కలతో..

వ్యర్థాలతో ఆకర్షణీయమైన వస్తువులు

» రద్దీ పేపర్‌తో డిజైన్లు

» అట్టముక్కలతో చక్రాల బండి

» అబ్బుర పరుస్తున్న చిన్నారి ఆలోచన

ఇంట్లో, ఆఫీసులో వ్యర్థ వస్తువులను తరుచూ బయట పడేస్తుంటాం. కాగా వీటిని కూడా మళ్లీ వినియోగంలోకి తీసుకు వచ్చేలా ఓ చిన్నారి ఆలోచించింది. వ్యర్థాలతో పలు రకాల వస్తువులు తయారు చేస్తూ అబ్బుర పరుస్తోంది. కురమంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నవోదయ విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న శ్రీ నిత్య వ్యర్థాలతో వస్తువులు తయారు చేస్తూ అబ్బుర పరుస్తోంది. ఒక వైపు చదువుకుంటూనే మరో వైపు వ్యర్థ వస్తువులతో వినియోగంలోకి తీసుకు వస్తూ ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేస్తూ భేష్ అనిపించుకుంటుంది. చిన్న పాటి ముక్కలు, బాటిళ్లు, రద్దీ పేపర్లు, కాటన్ డబ్బాలు, అక్కరకు రాని వైర్లు, తీగెలతో చక్కటి వస్తువులను తయారు చేస్తూ పలువురు మన్ననలు అందుకుంటోంది.

◆ కాగజ్‌నగర్

వ్యర్థాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకే...

- శ్రీ నిత్య, 8వ తరగతి, నవోదయ విద్యాలయం



వివిధ వస్తువులను స్థానికులు పడేయడం చూసి వాటిని వినియోగంలోకి తీసుకురావడంపై ఆలోచించాను. ఈ మేరకు చిన్న పాటి కార్డ్‌బోర్డు ముక్కలతో ప్రయోగం చేశాను. అలాగే వివిధ బాటిళ్లను కట్ చేసి మొక్కలు పెంచుకునేందుకు అనువుగా ఉండే డిజైన్లను తయారు చేశారు. అట్టముక్కలతో చక్రాల బండి తయారీకి ఆలోచించి సాధించాను. రద్దీ పేపర్‌తో షోకేజ్ డిజైన్ చేశాను. ఇవి ఆకర్షణీయంగా ఉండడం చూసి పలువురు అభినందించారు. మాది లక్సెట్టిపేట. చదువు నిమిత్తం ఇక్కడికి వచ్చాను.



రంగులు వేయండి

టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▶ ....
2. BSTE ▶ ....
3. TYCI ▶ ....
4. KTEI ▶ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▶ ....
2. నంపీడ ▶ ....
3. విర్ణంస్తీ ▶ ....
4. ర్లనిక్ష్యం ▶ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి


i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

